

Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP


TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 118 ఎడిటర్ : జి.రాజేష్ శనివారం 25 జులై 2026 పేజీలు : 6 వెల రూ. 4.00




## సిజెపి ఆందోళనలపై ఎలాంటి పిటిషన్లు లేవు

వాటిని విచారించకుండా తిరస్కరించారని ఎలా రాస్తారు

మీడియా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన చీఫ్ జస్టిస్

2లో

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

- ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు కోటి చొప్పన పరిహారం
- విద్యార్థులపై కేసులను ఎత్తివేయాల్సిందే
- కేంద్రమంత్రులకు తేల్చి చెప్పిన సిజెపి ప్రతినిధులు

2లో





## ల్యాండ్ లిటిగేషన్ ఫ్రీ రాష్ట్రంగా ఏపీ

- భూ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి
- భూ రికార్డులకు శాశ్వత భద్రత కల్పించేలా మీ భూమి-బ్లాక్ చెయిన్
- ట్యాంపర్ చేయలేని విధంగా ల్యాండ్ రికార్డులకు హై సెక్యూర్టీ
- మీ భూమి-బ్లాక్ చెయిన్ పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా 2లో

అమరావతి,ఐఎన్‌బిటైమ్స్

ప్రక్షాళన-విముక్తి-భద్రత అంశాలుగా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ల్యాండ్ లిటిగేషన్ ఫ్రీ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నామని సీఎం తెలిపారు. దీనికి అనుగుణంగానే భూ రికార్డులకు శాశ్వత భద్రత కల్పించేలా మీ భూమి-బ్లాక్ చెయిన్ ప్రాజెక్టును తెచ్చామని సీఎం చంద్రబాబు చెప్పారు.

## గ్లోబరీనా సంస్థ నిర్వాకంతో 28మంది బలి

వారందరికి కెటిఆర్ 2 కోట్ల చొప్పున చెల్లించాలి

బర్త్‌డే రోజయినా అబద్దాలు మాట్లడకుండా ఉండలేదు

మీడియా సమావేశంలో మండిపడ్డ పిసిసి చీఫ్



హైదరాబాద్,ఐఎన్‌బిటైమ్స్

బీఆర్ఎస్ హయాంలో గ్లోబరీనా సంస్థ విద్యార్థుల చావుకు కారణమైందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. 28 మంది విద్యార్థుల ప్రాణాలు పోయేందుకు ఆ సంస్థ కారణం కాదా? అని ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కనీసం బర్త్‌డే రోజైనా కెటిఆర్ అబద్దాలు మాట్లాడకుండా ఉంటే

మిగతా 2లో

## జూలై 30న ఆరు జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



- -1న అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం
- ఒక రోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ
- ఆరు జిల్లాల్లో 11,98,044 మంది లబ్ధిదారులు
- రు. 514.42 కోట్లు పంపిణీ
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

2లో



## నీట్‌పై పార్లమెంట్‌లో ఆగని ఆందోళన

వరుసగా ఐదోరోజూ కొనసాగని సభ

లోక్‌సభ సోమవారానికి వాయిదా

రాజ్యసభలో వందేమాతరం బిల్లు పెట్టిన నిత్యానందరాయ్


2లో




## పిల్లలే మన భవిష్యత్ ఆస్తి

మిగతా 2లో

- పిల్లలు పుడితే భారం కాకుండా చేశాం ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం అమలు
- విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లది
- చదువే పిల్లలకు శాశ్వత ఆస్తి
- తల్లిదండ్రులు-టీచర్లు కలిస్తేనే విద్యార్థుల విజయం
- మెగా పీటీఎంతో విద్యా వ్యవస్థలో కొత్త అధ్యాయం
- ప్రభుత్వ బడులపై పెరుగుతున్న నమ్మకం
- సంక్షేమం విషయంలో రాజీ ప్రసక్తే లేదు
- గిరిజనులకు అండగా ఉంటాం... ఆందోళన వద్దు
- రంపచోడవరంలో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు



రంపచోడవరం, ఐఎన్‌బిటైమ్స్

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న ఆయన.. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఇప్పటికే గణనీయమైన మార్పులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ప్రైవేట్ పాఠశాలల

పదవుల కోసం

## జనసేన ఏర్పాటు చేయలేదు

- రాష్ట్ర అభివృద్ధి కోసమే పవన్ పార్టీ ఏర్పాటు
- ఎపిని విభజించి నిధులు ఇవ్వకుండా అన్యాయం చేశారు
- పార్టీలో గ్రూపులు లేవు..ఉన్నదంతతా పవన్ కళ్యాణ్ గ్రూపు మాత్రమే
- స్వార్థ రాజకీయాలకు జనసేన దూరం...అలాంటివి ప్రోత్సహించదు
- కార్యకర్తలే మన పత్రికలు, ఛానళ్లు కూడా
- విజయవాడ జనసేన పార్టీ నేతల సమీక్షా సమావేశంలో నాదెండ్ల మనోహర్




విజయవాడ,ఐఎన్‌బిటైమ్స్

జనసేన పార్టీ బలోపేతం కోసం ఎంతోమంది పని చేస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సాధారణ ఎన్నికల్లో రాష్ట్ర హితం కోసం కూటమి ధర్మానికి కట్టుబడి అందరూ కలిసి పని చేశారని చెప్పారు. జనసేన.. ఏనాడు స్వార్థ రాజకీయాలను ప్రోత్సహించలేదని.. ఆ ఆలోచన కూడా చేయలేదని మంత్రి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పని చేసే

- మిగతా 2లో



## కాక్రోచ్ ఆందోళనలకు బిఆర్ఎస సంఘీభావం

కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

ఇందిరాపార్క్ ధర్నాలో కెటిఆర్ డిమాండ్

# పిల్లలే మన భవిష్యత్ ఆస్తి



నుంచి లక్షా పది వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరడం ప్రభుత్వ విద్యపై పెరిగిన విశ్వాసానికి నిదర్శనమన్నారు. విద్యార్థుల మార్కులు తగ్గితే అది విద్యాశాఖ పనితీరుపైనే ప్రతిబింబిస్తుందని, అందుకే మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లోని పిల్లలు మట్టిలో మాణిక్యాలని, సరైన అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. విద్యే పిల్లలకు తల్లిదండ్రులు ఇవ్వగలిగే గొప్ప ఆస్తి అని, ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు రాణించడానికి విద్యే కారణమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పిల్లల అభివృద్ధి బాధ్యతను తల్లి, తండ్రి ఇద్దరూ సమానంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. పేరెంట్-టీచర్ మీటింగ్‌లకు తల్లులతో పాటు తండ్రులు కూడా తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించేది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులేనని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా మెగా పీటీఎంలను నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఉపాధ్యాయులు మారుతున్న సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా బోధనా విధానాలను మార్చుకోవాలని, కొత్త పద్ధతులను అవలంభించాలని సూచించారు. టీచర్లకు ప్రభుత్వం సముచిత గౌరవం ఇస్తోందని, బదిలీలను పారదర్శక కౌన్సెలింగ్ ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు.

విద్యతో పాటు ఆరోగ్యం, ఉపాధిపైనా ప్రత్యేక దృష్టి.. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. తల్లికి వందనం పథకం నిధులు ఇప్పటికే తల్లుల ఖాతాల్లో జమ అయ్యాయని చెబుతూ జమ అయ్యాయా లేదా అంటూ సభలోనే ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం-2.0 ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, సోలార్ విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. అలాగే ప్రజారోగ్యంపై దృష్టి సారించామని, ఆగస్టు నుంచి సంజీవని హెల్త్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల మేర అప్పులు చేసిందని తెలిపారు. పైగా 14 శాతం మేర వడ్డీలకు కొన్ని అప్పులను తెచ్చిందని ముఖ్యమంత్రి ప్రజలకు వివరించారు. ఆ అప్పులను నెమ్మదిగా తీర్చేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని అలాగే వడ్డీలు తగ్గించేలా కసరత్తు చేస్తూ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఒకవైపు ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే మరోవైపు సంక్షేమం, అభివృద్ధిని సమతూకంగా కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ అందిస్తున్నామని, గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాలలను విస్తరిస్తామని వెల్లడించారు. హాస్టళ్లు, గురుకులాల్లో డైట్ ఛార్జీలను 10 శాతం పెంచామని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని, గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని గుర్తుచేశారు. తన పాలనలో 16 ఏళ్లలో 14 సార్లు డీఎస్సీ నిర్వహించానన్నారు. ఈ ఏజెన్సీ ఏరియాలో ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో రిక్రూటైన ఉపాధ్యాయులే ఉన్నారని దానికి ఇదే నిదర్శనమన్నారు. ప్రధాని మోదీ, తాను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పామని.. దానికి అనుగుణంగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే



న్యూఢిల్లీ,జూలై24 నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత తీసుకోవాలంటూ పట్టుబడుతున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు కొందరు కేంద్ర మంత్రి జేపీ నడ్డా, జితేందర్ సింగ్‌లతో శుక్రవారం సమావేశమయ్యారు. నీట్ సహా విద్యా వ్యవస్థలో కీలక అంశాలపై చర్చించారు. దాదాపు గంటన్నరపాటు ఈ చర్చలు జరిగాయి. తమ డిమాండ్లను సీజేపీ లిఖితపూర్వకంగా ప్రభుత్వం ముందుంచింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని సీజేపీ ప్రతినిధులు స్పష్టం చేశారు. పేపర్ లీక్ నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటుకు ర్యాలీ నిర్వహించిన విద్యార్థులపై పెట్టిన ఎఫ్‌ఐఆర్‌లను ఉపసంహరించాలని స్పష్టం చేశారు. ఇందుకు కేంద్ర మంత్రులు స్పందిస్తూ తమకు ఒక రోజు సమయం ఇవ్వాలని కోరారు. దీంతో, రేపు మరోసారి భేటీ అయ్యేందుకు ఇరు వర్గాలు నిర్ణయించాయి. కేంద్రం మంత్రులతో సమావేశం అనంతరం సీజేపీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. కేంద్రం ముందు 3 ప్రధాన డిమాండ్లు పెట్టామని సీజేపీ ప్రతినిధి సౌరభ్ దాస్ తెలిపారు. మూడింట్లో రెండు డిమాండ్లపై కేంద్రం సానుకూలంగా ఉందని అన్నారు. విద్యార్థులపై కేసుల ఎత్తివేతకు కేంద్రం అంగీకరించిందని తెలిపారు. మరణించిన విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని తాము కోరినట్టు చెప్పారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సంబంధించి రేపటి వరకు కేంద్రం గడువు కోరిందని సౌరభ్ దాస్ చెప్పారు.కేంద్రం, కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధుల మధ్య చర్చలు ముగిశాయి. ఇందులో భాగంగా కేంద్రం ముందు సీజేపీ మూడు ప్రధాన డిమాండ్లను ఉంచింది. ధర్మేంద్ర ప్రధాన్ (రాజీనామా, పేపర్ లీక్‌ల కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం, విద్యార్థులపై కేసులు ఎత్తివేయడం వంటి డిమాండ్లు చేసినట్లు సీజేపీ ప్రతినిధులు తెలిపారు. ప్రధాన్ రాజీనామా తప్ప మిగతా రెండు డిమాండ్లకు కేంద్రం సానుకూలంగా స్పందించిందని వెల్లడించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న తమ డిమాండ్‌పై రేపు మధ్యాహ్నం వరకు ప్రభుత్వం సమయం కోరిందని పేర్కొన్నారు. త్వరలోనే ఆయనను పదవి నుంచి తొలగిస్తుందని తాము ఆశిస్తున్నట్లు తెలిపారు.


దాదాపు 2గంటలపాటు జరిగిన ఈ సమావేశానికి కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ హాజరుకాగా.. సీజేపీ తరపున పార్టీ జాతీయ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా వెళ్లారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో విద్యాశాఖ మంత్రి రాజీనామా తప్ప మరేదీ ఆమోదయోగ్యం కాదని సీజేపీ డిమాండ్ చేసింది. అది నెరవేరకపోతే ఉద్యమం మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించింది. ప్రధాన్ వైదొలిగే వరకు తమ నిరసనలు కొనసాగుతాయని పునరుద్ఘాటించింది.

## సిజెపి ఆందోళనలపై ఎలాంటి పిటిషన్లు లేవు

న్యూఢిల్లీ,జూలై24 'చలో పార్లమెంట్' నిరసనల సందర్భంగా పోలీసుల తీరుపై అత్యవసర పిటిషన్ దాఖలు కాగా.. విచారణకు సుప్రీంకోర్టు తిరస్కరించిందన్న వార్తలను సీజేఐ జస్టిస్ సూర్య కాంత్ కొట్టిపారేశారు. అవన్నీ తప్పుడు కథనాలని పేర్కొన్నారు. కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) ఆందోళనలపై అసలు పిటిషనే దాఖలు కాలేదని అన్నారు. గత రెండు రోజులుగా మీడియా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించారు. అత్యవసర పిటిషన్‌ను సీజేఐ విచారణకు స్వీకరించలేదని తప్పుడు వార్తలు ప్రసారం చేస్తోందన్నారు. శుక్రవారం కోర్టు విచారణ ప్రారంభమైన తర్వాత న్యాయవాదులు తమ కేసులను అత్యవసరంగా స్వీకరించాలని విజ్ఞప్తి చేసిన సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు సీజేపీ ఆందోళనలకు సంబంధించి ఒక్క పిటిషన్ కూడా దాఖలు కాలేదు. ఈ అంశంపై విచారణ చేపట్టాలని ఎవరో ఒక లాయర్ మాత్రం విజ్ఞప్తి చేశారు. ఓ అభ్యర్థనను పిటిషన్‌గా ఎలా స్వీకరిస్తాం అని సీజేఐ అన్నారు. జులై 20న సీజేపీ చేపట్టిన చలో పార్లమెంట్ ఉద్రిక్తంగా మారిన నేపథ్యంలో అత్యవసరంగా విచారణ చేపట్టాలని న్యాయవాది నరేంద్ర మిశ్రా బుధవారం సుప్రీం కోర్టును అభ్యర్థించారు. పోలీసు దాడులకు సంబంధించి తన వద్ద వీడియో ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఆందోళనకారుల్లో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారని, వారి కోసమైనా అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. అయితే, సుప్రీం కోర్టు అందుకు తిరస్కరించినట్లు వార్తలు వచ్చాయి. కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని, అలాగే పిటిషనర్ కూడా సమయం వృథా చేసుకోవద్దని సీజేఐ హితవు పలికినట్లు రాసుకొచ్చాయి.

# పదవుల కోసం జనసేన ఏర్పాటు చేయలేదు

వారిని గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు. అంతా కలిసి కట్టుగా ఉండటం వల్లే ఈ ప్రస్థానం కొనసాగిస్తున్నామన్నారు.శుక్రవారం విజయవాడలోని తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గాల జనసేన నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించి ఏపీకి అవసరమైన నిధులు ఇవ్వకుండా అన్యాయం చేశారని విమర్శించారు. పవన్ కల్యాణ్ పదవుల కోసం జనసేన ఏర్పాటు చేయలేదని.. యువతను, మహిళలను చైతన్యపరిచేలా జనసేన పార్టీ తొలి అడుగులు వేసిందన్నారు. విజయవాడ నగరం ఉద్యమాల గడ్డ అని.. రాజకీయ చైతన్యానికి మరోపేరని మంత్రి అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయవాడ నాయకులకు గుర్తింపు ఉండేదన్నారు. మూడు రాజధానులని వైసీపీ అధినేత జగన్ రెడ్డి ప్రకటిస్తే.. జనసేన ఉద్యమం చేసిందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన పార్టీ జనసేన అని తెలిపారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి చాలా మంది భయపడ్డారని.. జనసేనలో వీర మహిళలు, జన సైనికులు ధైర్యంగా నిలబడ్డారన్నారు. విజయవాడ కార్పొరేషన్‌లో 34 స్థానాల్లో నిలబడ్డారని.. క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొని నిలబడిన తీరు ఆదర్శమని కొనియాడారు.పార్టీలో ఉన్న కార్యకర్తల మాట నాయకులు వినాలని.. ప్రతి నియోజకవర్గంలో
సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరూ నోరు జారవద్దని, అనవసర రాద్ధాంతాలు చేయవద్దని సూచించారు. జనసేనలో మరో గ్రూపు లేదని... ఎవరైనా పవన్ కల్యాణ్ గ్రూపే అని చెప్పుకొచ్చారు. 'కూటమిలో మనం ఉన్నాం.. కలిసికట్టుగా పనిచేయాలి. అభిప్రాయబేధాలు ఉంటే కూర్చుని,




చర్చించి పరిష్కరించుకోండి. జనసేన సభ్యత్వం నమోదులో కీలకంగా చాలా మంది పని చేశారు. జనవాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో జనవాణిని నిర్వహించాలి. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాన్ని బలంగా తిప్పి కొట్టాలి. మనకు పత్రికలు, ఛానళ్లు లేవు.. కార్యకర్తలే మన మీడియా. పవన్ ఆలోచనలు ప్రజల్లోకి తీసుకువెళ్లండి' అంటూ పిలుపునిచ్చారు.

## నీట్‌పై పార్లమెంట్‌లో ఆగని ఆందోళన

న్యూఢిల్లీ,జూలై24లోక్‌సభ, రాజ్యసభల్లో పేపర్ లీక్‌లపై చర్చ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో లోక్‌సభ ప్రారంభమైన కొద్దిసేపటికే మధ్యాహ్నం 12:00 గంటల వరకు వాయిదా పడింది. అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగింది. నీట్ యూజీ సహా దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న పరీక్షల పేపర్ లీక్ వ్యవహారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో తీవ్ర దుమారానికి దారితీసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం సహా ప్రధాని నరేంద్ర మోదీ సభాముఖంగా క్షమాపణ చెప్పాలని ప్రతిపక్షం డిమాండ్ చేసింది. మరోవైపు.. పరీక్షల పేపర్ లీకేజీలను అరికట్టేందుకు కఠిన శిక్షలు విధించేలా కొత్త బిల్లును తీసుకొస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తుది రూపుదిద్దిన తర్వాత ఆ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతామన్నారు. ఈ విషయమై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. నీట్ అంశంపై సభలో చర్చ జరగాల్సిన అవసరముందన్నారు. మరోవైపు.. విద్యార్థులపై జులై 20న జరిగిన పోలీస్ చర్యలో పెల్లెట్ గన్స్ వినియోగించారని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. లోక్‌సభను సోమవారానికి వాయిదా వేశారు. ఇదిలావుంటే వందేమాతరం గేయానికి చట్టబద్ధ రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం శుక్రవారం రాజ్యసభలో 'వందేమాతరం బిల్లు'ను ప్రవేశపెట్టింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించే వారికి జైలుశిక్ష సహా ఇతర శిక్షలు విధించేలా, అలాగే గేయాన్ని పూర్తిగా ఆలపించాల్సిందేననే నిబంధనలనూ ఇందులో పొందుపరిచారు. అయితే.. ఈ బిల్లుపై విపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలుపుతూ సభలోనే ఆందోళనకు దిగారు. బిల్లు వ్యక్తిగత స్వేచ్ఛ, రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొనడంతో సభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రాజ్యసభ కార్యకలాపాలను సభాపతి సోమవారానికి వాయిదా వేశారు.

## కాక్రోచ్ ఆందోళనలకు బిఆర్ఎస సంఘీభావం

హైదరాబాద్,జూలై24: ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడులు అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. యువత జవాబుదారీతనం కోరుతోందని.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యువతపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కేటీఆర్ నిరసన దీక్ష చేపట్టారు.
ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులు, యువత పోరాటానికి బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. 25 రోజులుగా ఢిల్లీలో పార్టీలకు అతీతంగా యువత పోరాడుతోందన్నారు. యువతపై జరుగుతున్న దాడులను దారుణమని తీవ్రంగా ఖండించారు. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే ప్రధాని మోదీ పెట్టుకున్నారని.. ఈ జనరేషన్ చావుకు, ఐటీ, ఈడీ సోదాలకు భయపడేది కాదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ.. మేక్ ఇన్ ఇండియా అడిగితే లీక్ ఇన్ ఇండియా ఇచ్చారంటూ సెటైర్లు వేశారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడుగుతున్నారని, వారికి అండగా నిలబడతామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీపై కొట్లాడితే చోటాభాయ్‌కు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ చురకలు అంటించారు. మోదీ అంటే రేవంత్‌కు ఎందుకంత భయమంటూ ప్రశ్నించారు. పాత కేసులు తోడుతారని సీఎం భయపడుతున్నారని ఎద్దేవా చేశారు.ఎల్లిలో మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ ధర్నా చేస్తే రేవంత్ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు.

## గ్లోబరీనా సంస్థ నిర్వాకంతో 28మంది బలి

మంచిదన్నారు.గ్లోబరీనా సంస్థ రిపోర్టును బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టలేదన్నారు. దీని వెనుక కేటీఆర్ హస్తం ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయి. నీట్ పేపర్ లీకైన నెలన్నరకు ఆయన నిద్రలేచారని మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు మాట్లాడాలని సూచించారు. నల్ల చొక్కాలు వేసుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మరన్నారు. కపట ప్రేమలు, నల్లచొక్కా డ్రామాలు నడవవని చెప్పుకొచ్చారు. 'రేవంత్ ఢిల్లీకి వెళ్తే ఏంటి? వెళ్లకపోతే ఏంటి?.. కొడంగల్‌లో నిరసన చేశారు' అని అన్నారు. విద్యార్థుల ఉద్యమంపై కేసీఆర్ ఇప్పటిదాకా ఒక్క స్టేట్‌మెంట్ ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ ఎత్తేసిన ధర్నా చౌక్‌లో కేటీఆర్ ధర్నా చేశారని.. ధర్నా చేసే హక్కు ఆయనకు ఎక్కడిదని ప్రశ్నించారు. కేటీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాక ధర్నా చేస్తే బాగుంటుందని మహేష్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో చనిపోయిన ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ అకౌంట్ నుంచి రూ.2 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 27 మంది విద్యార్థుల మరణానికి కారణం గ్లోబరీనా సంస్థ అని ఆరోపించారు. 2011లో జరిగిన గ్లోబరీనా అంశంలో నివేదిక ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. 'గ్లోబరీనాపై విచారణకు కేటీఆర్ ఫిర్యాదు చేయాలి. మాకు మేముగా విచారణ చేస్తే కక్ష సాధింపు అంటారు' అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీక్‌లు అందరికీ తెలుసని అన్నారు. ఇసుక వ్యాపారంతో ఎంతోమంది చావులకు కారణం కేటీఆర్ అని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని.. రెండూ ఒకటే అనడానికి బలమైన కారణాలు ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు

## పార్వతీపురం మన్యం జిల్లాకు కుంకీ ఏనుగులు

చిత్తూరు,జూలై24:పలమనేరు ముసలిమడుగు ఎలిఫెంట్ క్యాంపు నుంచి జయంత్, అభిమన్యు అనే రెండు కుంకీ ఏనుగులను పార్వతీపురం మన్యం జిల్లాకు అటవీశాఖ అధికారులు తరలిస్తున్నారు. సీతానగరం మండలం గుచ్చిమి వద్ద ఏర్పాటు చేసిన కుంకీ ఏనుగుల క్యాంపుకు తరలించనున్నారు. మన్యం జిల్లాకు వెళ్లే మార్గంలో మంగళగిరిలోని డిప్యూటీ సీఎం కార్యాలయం వద్దకు రెండు కుంకీ ఏనుగులు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. కుంకీ ఏనుగులకు స్వాగతం పలికి, ఆహారం అందించారు. అనంతరం మన్యం జిల్లా గుచ్చిమి క్యాంపునకు ఏనుగులు పయనమయ్యాయి.గురువారం సాయంత్రమే పార్వతీపురం జిల్లాకు తరలించేందుకు ముసలిమడుగు క్యాంపు నుంచి రెండు కుంకీ ఏనుగులను అటవీ శాఖ అధికారులు లారీల్లో ఎక్కించారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో ఏనుగుల తరలింపును చేపట్టారు.

# తొలిఏకాదశికి సర్వం సిద్ధం

**భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలి...ఎమ్మెల్యే జూలకంటి**



ఐ ఎన్ బి టైమ్స్ న్యూస్ రెంటచింతల,జూలై 24: మండల కేంద్రమైన రెంటచింతల లోని కృష్ణానది ఒడ్డున గల శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం తొలి ఏకాదశి పర్వదినానికి సిద్ధమైంది.సనాతన ధర్మంలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న తొలి ఏకాదశి నుంచే విష్ణువు యోగనిద్రలోకి జారుకుంటాడు.ప్రతినెలా శుక్ల పక్షంలో ఒకసారి, కృష్ణ పక్షంలో ఒకసారి ఏకాదశి వస్తుంది. అయితే, వీటన్నింటిలోకి ఆషాఢశుద్ధ ఏకాదశిని అత్యంత పుణ్యప్రదమైనదిగా పరిగణిస్తారు.హిందూ సంప్రదాయంలో భాగంగా ఈ పండుగ తరువాతనే హిందువుల పండుగలన్నీ ప్రారంభమౌతాయి.ఏడాదిలో వచ్చే 24 ఏకాదశుల్లో నేడు నిర్వహించబోయే పండుగన తొలి ఏకాదశిగా ప్రసిద్ధి పొందింది.భక్తులు వేకువ జామునుంచే వివిధ రకాల పూజాది కార్యక్రమాలతో పర్వదినం ఆరంభం కానుంది.భక్తుల పాలిట కొంగుబంగారంగా భాసిల్లే ఈ ఆలయంలోని నాగమయ్యను పూజిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం. పల్నాడులోని వివిధ ప్రాంతాల నుంచి వేల మంది భక్తులు వస్తారనే భావంతో ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ జీవీ శివయ్య,ఎండోమెంట్ ఈవో గాదే రామిరెడ్డిలు చెప్పారు. కృష్ణానది ఒడ్డున భక్తుల సౌకర్యార్థం జల్లుస్నానం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.వివిధ సామాజిక వర్గాలకు సత్రాల్లో అన్నదానం ఏర్పాటు చేశారు..భక్తులకు ఎటువంటి లోటుపాట్లు రానీయోద్దు.. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తొలి ఏకాదశి సందర్భంగా అశేష భక్తజనంతో నిండిపోయే సత్రశాల ప్రాంగణంలో ఎలాంటి లోటుపాట్లు రానీయోద్దని ఆమేరకు ఏర్పాట్లుండాలనిఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు.శుక్రవారం ఆలయ ఈవో రామిరెడ్డితో ఫోన్ ద్వారా మాట్లాడుతూ క్యూలైన్ల వద్ద పటిష్ట బందోబస్తుండాలన్నారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో భక్తుల దాహార్తిని తీర్చడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.వాహనాల పార్కింగ్ విషయంలో గందరగోళం ఉండటానికి వీల్లేదని ఎమ్మెల్యే ఆదేశించారు.. తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చే వాహనాలను టెయిల్పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు సమీపంలో పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు.త్వరలో రూ. 5 కోట్లతో ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.

# పేద విద్యార్థులకు వరం 'తల్లికి వందనం'..!

- ప్రతి నోట థాంక్యూ సీఎం సార్..!
- కూటమి ప్రభుత్వానికి 'వందనం' అంటూ ప్రతిధ్వని..!
- పేరెంట్స్,టీచర్స్ సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి..!
- రూ.1 కోటి 37 లక్షల నిధులతో నూతన తరగతి గదులు ప్రారంభం..!



ఐ ఎన్ బి టైమ్స్ దుర్గి మాచర్ల ప్రతినిధి జులై 24: విద్యకు పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం పేద విద్యార్థుల పాలిట వరం అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు నిర్వహించిన మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాల విచ్చేసిన ఎమ్మెల్యేకు విద్యార్థులు,టీచర్లు, తల్లిదండ్రులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల అవరణలో మన బడి మన భవిష్యత్తు పథకం ద్వారా రూ.1 కోటి 37 లక్షలతో నూతనంగా నిర్మించిన 9 అదనపు తరగతి గదులను ప్రారంభి,మొక్కలు నాటారు. వేదికపై విద్యర్థుల ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. అనంతరం విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ స్కూల్ కిట్ లను ఎమ్మెల్యే చేతుల మీదిగా అందజేశారు. తల్లికి వందనం పథకం ద్వారా రెండో విడత నగదు జమ అయిన తల్లిదండ్రులు కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు.థాంక్యూ సీఎం సార్.., థాంక్యూ లోకేష్ సార్ అంటూ ఒక్కసారిగా విద్యార్థులందరూ వెలుగెత్తి కృతజ్ఞతలు తెలపగా పాఠశాల అవరణమంతా ప్రతిధ్వనించింది. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే మధ్యాహ్నం భోజనం చేశారు.

ఈ సందర్భంగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ.. పల్నాడు ప్రాంతంలో అత్యంత వెనుకబడిన మాచర్ల నియోజకవర్గంలో విద్యా వికాసానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, రూ.120.98 కోట్లతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నిధులు అందజేశారని చెప్పారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తల్లిదండ్రులకు పిల్లల చదువులు భారం కాకూడదని ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాలో ప్రభుత్వం నగదు జమ చేస్తుందని చెప్పారు. నియోజకవర్గ పరిధిలో 48 వేల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద రూ. 72 కోట్ల నగదు జమ చేసామని వివరించారు. తల్లిదండ్రుల ఆలోచన విధానాలు మారాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మాత్రమే క్వాలిఫైడ్ విద్య విద్యార్థులకు అందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థికి ప్రభుత్వం ఏటా రూ. 1 లక్ష 30 వేలు ఖర్చు చేస్తుంది అని వెల్లడించారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి గబ్రూనాయక్, మండల విద్యాశాఖ అధికారి అల్లి సురేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధు యాదవ్, పార్టీ నాయకులు కొమెర దుర్గా రావు, కజ్జం సైదయ్య, గుండాల శ్రీనివాస్ యాదవ్, మాచర్లవాసు,శాంతి,దుర్గా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి జూలై 25 : పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని మండల అధికారులు, టీడీపీ నేతలు అన్నారు.కారంపూడి మండల పరిధిలోని ప్రతి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం 'మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 4.0' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను అధికారులు, నాయకులు ఆసక్తిగా వీక్షించి పిల్లల ప్రతిభను అభినందించారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం' వడ్డించారు. ఆ తర్వాత విద్యార్థులతో కలిసి కింద కూర్చొని భోజనం చేస్తూ వారి చదువులు, పాఠశాల సౌకర్యాల గురించి ఆప్యాయంగా ముచ్చటించారు.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారు రంపచోడవరం ప్రభుత్వ హైస్కూలు ఌ జూనియర్ కళాశాలలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని తెలిపారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తల్లిదండ్రులకు తెలియజేయడంతో పాటు, పాఠశాలల అభివృద్ధి కోసం వారి సలహాలు, సూచనలు స్వీకరించాలనే దృఢ సంకల్పంతోనే ఈ మెగా పేరెంట్స్ 4.0 ను ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.పిల్లల చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డురాకూడదనే ఉద్దేశంతో ఈ నెల 22వ తేదీన అర్హులైన ప్రతి తల్లి ఖాతాలో 'తల్లికి వందనం' పథకం నిధులను ప్రభుత్వం పారదర్శకంగా జమ చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్ బాబు, ఎంఈఓ-1 అనిల్ కుమార్, ఎంఈఓ-2 రవికుమార్, తహసీల్దార్ వెంకటేశ్వర నాయక్, ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ ఏఈ బాబురావు, ఎంపీపీ బొల్లినేడి శ్రీనివాసరావు, పంగులూరి అంజయ్య, గోళ్ల సురేష్ యాదవ్, మునుగోటి సత్యం, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, పాఠశాల హెచ్.ఎం, ఉపాధ్యాయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధికారులు స్పందిస్తేనే సమస్యలు పరిష్కారం..!

**-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



ఐ ఎన్ బి టైమ్స్ వెల్దుర్తి ప్రతినిధి జులై: 24 అధికారులు స్పందిస్తేనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించారు. ప్రజలందించిన అర్జీలను పరిశీలించి, వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు అందించిన అర్జీలలో ఎక్కువ శాతం రెవిన్యూ, స్థలాల ఆక్రమణలు,కొత్త పింఛన్ల మంజూరు వంటి సమస్యలు ఉన్నాయి.

# ఏపీఆర్‌జేసీ నాగార్జునసాగర్‌లో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ 4.0 ఘనంగా నిర్వహణ



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి 24 : ఏపీ ఆర్ జేసీ, నాగార్జునసాగర్‌లో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ (పీటీఎం 4.0) కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. హేమాంబర రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహిం చబడిం .విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ, తల్లిదండ్రులు ఉపాధ్యాయుల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అతిథులు, బహుమతుల పంపిణీఈ కార్యక్రమానికి టీడీపీ మండల అధ్యక్షుడు ఎన్. వీరస్వామి, విజయపురి సౌత్ టీడీపీ నాయకులు బొల్లా చౌదరి, డా. బసివి రెడ్డి, చంద్రశేఖర్, సత్తిబాబు, అప్పలరాజు, పవన్ కుమార్, అలాగే ఏపీఆర్‌జేసీ పూర్వ విద్యార్థి రమేష్ నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు విద్యార్థులకు పుస్తకాలు, కార్పెట్లు, బెడ్‌షీట్లు పంపిణీ చేసి విద్యార్థుల సంక్షేమానికి తమ వంతు సహకారాన్ని అందించారు.తల్లిదండ్రుల ఆటల పోటీలు

ఈ సందర్భంగా తల్లిదండ్రుల కోసం నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు అతిథులు అభినందనలు తెలియజేసి బహుమతులు అందజేశారు.ప్రిన్సిపాల్ ప్రసంగంఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎం. హేమాంబర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదివి సమాజానికి ఆదర్శప్రాయులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థుల భవితకు కూటమి ప్రభుత్వ భరోసా..!

**-జూలకంటి శోభారాణి**



ఐ ఎన్ బి టైమ్స్ వెల్దుర్తి ప్రతినిధి జులై: 24 విద్యార్థుల భవితకు కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తుంది అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి చెప్పారు. శుక్రవారం వెల్దుర్తి జిల్లా పరిషత్ పాఠశాల నందు జరిగిన పేరెంట్స్,టీచర్స్ మీటింగ్ కు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాలకు విచ్చేసిన శోభారాణిని విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం ద్వారా పేద బిడ్డల చదువులకు ఆర్థిక సాయం అందిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొమ్ము కిషోర్,టిడిపి నాయకులు కోట్ల శ్రీనివాసరెడ్డి, జూలకంటి పోలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల వివక్ష పై పాత్రికేయులు పోరాటాలకు సిద్ధం కావాలి

## -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య-ఘనంగా కూకట్ పల్లి మహాసభ




ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 24
తెలంగాణ ఉద్యమంలో త్యాగాలకు సిద్దపడి పోరాడిన జర్నలిస్టులు పాలకుల వివక్ష కు, నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు కనీసం అక్రెడిటేషన్లు సక్రమంగా ఇవ్వలేని దుస్థితి నెలకొందని, దీనిపై రోడ్లెక్కి ఆందోళన చేయాల్సి దౌర్భాగ్యమైన పరిస్థితి రావడం బాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్ పల్లిలోని ఏఎస్ రాజు నగర్ కమ్యూనిటీ హాల్ లో టీడబ్ల్యూజేఎఫ్ కూకట్ పల్లి నియోజకవర్గం మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సహించరానిదని, పాలకుల నిర్లక్ష్యం, వివక్షపై రాబోయే రోజుల్లో పాత్రికేయుల పోరాటం తీవ్రతరం చేయాల్సి వస్తుందని అన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నదని, జర్నలిస్టులకున్న ఏకైక సదుపాయం అయిన రైల్వే చార్జీలో 50 శాతం రాయితీని ఎత్తివేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలపై ఈనెల 27న "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేసి, రాబోయే రోజుల్లో సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఏ రాజకీయ పార్టీకి గానీ, ఏ ఒక్క పత్రికకు గానీ అనుబంధం కాదని, ఈ అపోహలతో జర్నలిస్టులు అయోమయంలో పడొద్దని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాగరాజు గౌడ్, సీనియర్ జర్నలిస్టులు విద్యా వెంకట్, ఎర్ర యాకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, ఉపాధ్యక్షుడు కొండల్ రెడ్డి,హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.కూకట్ పల్లి కమిటీ ఎన్నికఈ మహాసభ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్ర యాకయ్య, ఉపాధ్యక్షుడిగా బొమ్మ గోపి,ప్రధాన కార్యదర్శిగా అంజిబాబు,సంయుక్త కార్యదర్శి గా నాగార్జున,క ోశాధికారి గా షబ్బీర్, కార్యవర్గ సభ్యులుగా నాగరాజు గౌడ్,సైదులు, శ్యాం సుందర్,జే. నవీన్, సుజాత, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మహేందర్ తదితరులు ఎన్నికయ్యారు.

# 5 షైనింగ్ స్టార్ అవార్డ్స్ అందుకొని ప్రభంజనం సృష్టించిన నైస్ విద్యార్థులు

**విద్యార్థులను సన్మానించిన పాఠశాల కరెస్పాండెంట్ మొద్దు మోహన్**



ఐ ఎన్ బి టైమ్స్, వరదయ్యపాలెం 24 జులై 2026:
వరదయ్యపాలెం మండలంలోని నైస్ విద్యార్థులు గత సంవత్సరం పదోవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించింది. అందుకుగాను ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ అవార్డ్స్ నందు నైస్ పాఠశాల విద్యార్థులు మండలంలోనే అత్యధిక సంఖ్యలో అవార్డ్స్ కు ఎంపికయ్యారు. మండలం నుండి 7 మంది విద్యార్థులు ఎంపిక కాగా 5 మంది విద్యార్థులు నైస్ పాఠశాల నుండి ఎంపికయ్యారు. ఎంపికయ్యిన వారిలో 594 మార్కులు సాధించిన ఎం తారక్ సాయి, 593 మార్కులు సాధించిన కె ప్రవల్లిక, 592 మార్కులు సాధించిన పి భవ్యశ్రీ పి తేజస్విని, 587 మార్కులు సాధించిన కె తేజస్విని లు అవార్డును అందుకున్నారు. వీరు 20వేల రూపాయలు, మెరిట్ సర్టిఫికెట్, బంగారు పథకాన్ని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు , డి ఈ ఓ, ఇంచార్జి మినిస్టర్ అనగాని సత్యప్రసాద్ వారిచే ఈ అవార్డును అందుకున్నారు. పాఠశాల కరెస్పాండెంట్ మొద్దు మోహన్ మాట్లాడుతూ తమ పాఠశాల నుండి 5 మంది ఎంపిక కావడం చాలా ఆనందదాయాకమని అన్నారు. తమ ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం అనుక్షణం కష్టపడుతున్నారని ఉపాధ్యాయులను కొనియాడారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను కొనియాడారు.ఈ సన్మానం కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎలియాజర్ పల్లిపట్టు, వైస్ ప్రిన్సిపాల్ సునీల్, మునిప్రసాద్, జాహ్నవి, సత్య లు ఇతర ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# గొల్లపూడిలో చెత్త వ్యర్థాల కుప్పలతో ప్రజలు ఇబ్బందులు

**బ్యాంకు ఎదుటే పేరుకుపోయిన చెత్త.. పట్టించుకోని గ్రామ పంచాయతీ, మున్సిపల్ అధికారులు**





విజయవాడ గొల్లపూడిలోని తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ శాఖ ఎదుట పేరుకుపోయిన చెత్త వ్యర్థాలు, డ్రైనేజీ పక్కన నెలకొన్న అపరిశుభ్ర వాతావరణం

ఐ ఎన్ బి టైమ్స్ జూలై 24, డెస్క్, గొల్లపూడి:
విజయవాడ నగరానికి ఆనుకుని ఉన్న గొల్లపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ (ఎవీదీ) శాఖ ఎదుట చెత్త కుప్పలు మురికి కాలువ వ్యర్థాలు పేరుకుపోవడంతో స్థానికులు, బ్యాంకు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ కాలువ పక్కనే ప్లాస్టిక్ వ్యర్థాలు, ఆహార అవశేషాలు, చెత్త సంచులు పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఆ ప్రాంతంలోకి వెళ్లాలంటేనే ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, ఈ సమస్యపై గ్రామ పంచాయతీ, సంబంధిత మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో డ్రైనేజీ మూసుకుపోయే ప్రమాదం ఉండటంతో పాటు దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రతిరోజూ వందలాది మంది వినియోగదారులు బ్యాంకుకు వచ్చే ప్రాంతంలోనే ఇలాంటి అపరిశుభ్ర పరిస్థితులు ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారిన ఈ చెత్త కుప్పలను వెంటనే తొలగించి, శాశ్వత పరిష్కారం కోసం చెత్త డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయడంతో పాటు క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారుస్థానిక ప్రజలు, బ్యాంకు వినియోగదారుల విజ్ఞప్తిని అధికారులు వెంటనే పరిగణనలోకి తీసుకుని చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య







ఐ ఎన్ బి టైమ్స్ చందర్లపాడు జూలై 24:
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ఆధ్వర్యంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. చందర్లపాడు మండలంలోని శ్రీ ాంఖవీ జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన మెగా పేరెంట్--మెగా టీచర్ 4.0 సమావేశంలో విద్యాశాఖ అధికారులు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించి, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మొక్క నాటి, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఒక మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని, చిన్ననాటి నుంచే మొక్కల పెంపకం మరియు ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ, విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేలా వినూత్న కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావడం ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి అందిస్తున్న ప్రాధాన్యతను ప్రజలకు చేరువ చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, కూటమి నేతలు, విద్యాశాఖ అధికారులు, తల్లితండ్రులు,విద్యార్థిని విద్యార్థులు, స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పరీక్షలకు తాత్కాలిక సర్దుబాట్లు సరికాదు

**- శాశ్వత ప్రాతిపదికన పక్కాగా నిర్వహణ చేపట్టాలి**
**-నివేదిక కోరుతూ కేంద్రం, ఎటిఎకు సుప్రీం ఆదేశం**

న్యూఢిల్లీ,జూలై24: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పేపర్ లీక్ వ్యవహారం తర్వాత చేపట్టిన సంస్కరణల పురోగతిపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. పరీక్షల నిర్వహణలో తాత్కాలిక సర్దుబాట్లు కాకుండా, శాశ్వత వ్యవస్థాగత సంస్కరణలు ఎలా అమలు చేస్తున్నారో వివరిస్తూ సమగ్ర అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలను సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. పరీక్షల వ్యవస్థలో పారదర్శకత, భద్రత పెంచేందుకు చేపట్టిన చర్యలపై 10 ప్రధాన రంగాల వారీగా వివరాలు సమర్పించాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. డిజిటల్ మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలు, పరిశోధన, పారదర్శకత, పరిపాలన, మానవ వనరులు వంటి అంశాలపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని సూచించింది. పరీక్ష జరగడానికి ముందు, పరీక్ష సమయంలో , పరీక్ష పూర్తయిన తర్వాత చేపట్టిన సంస్కరణలపై స్టేటస్ రిపోర్ట్ అందించాలని ఆదేశించింది. పరీక్షా పత్రాల సురక్షిత రవాణా కోసం భారత వైమానిక దళాన్ని ఉపయోగించడంపై జస్టిస్ పి.ఎస్. నరసింహ వ్యాఖ్యానిస్తూ... ఇది ఒక తాత్కాలిక నివారణ చర్య మాత్రమే తప్ప, పరీక్షల భద్రతకు శాశ్వత పరిష్కారం కాదని స్పష్టం చేశారు. అలాగే, భవిష్యత్తులో కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానం అమలు పురోగతి, అభ్యర్థుల సమాచారాన్ని కోరింది.నిపుణుల కమిటీలు, స్టేక్‌హోల్డర్ నామినేషన్ల ఏర్పాటు ఎంతవరకు వచ్చిందో నివేదికలో తెలపాలని ఆదేశించింది.

# కంచికచర్ల మండలలో విద్యాసంస్థల బంద్ విజయవంతం




ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల జూలై 24 :
కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సిఐటియు కంచికచర్ల మండల నాయకులు గోపినాయక్ మాట్లాడుతూఈరోజు బందు కు స్వచ్ఛందంగా మద్దతు తెలియజేసి విజయవంతం చేసిన విద్యార్థిని విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు.దేశంలో లక్షలాది మంది విద్యార్థులు భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం అంధకారంలోకి నెట్టి,ప్రశ్నించే వారిపైనా నిరంకుశ పద్ధతిలో నిర్బంధాన్ని విధిస్తుంచడం సరికాదని అన్నారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ఏ మాత్రం ఒక్క నిమిషం కూడా మంత్రి పదవిలో ఉండే అర్హత లేదన్నారు. విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు పోరాటాలు ఆపమని దశల వారీగా ఉధృతం చేస్తామని నాయకులు తెలిపారు.ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో విద్యార్థులపై బాష్ప వాయువులు ప్రయోగించి తీవ్ర గాయాలపాలయ్యేల డిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరు ఖండిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం చేసిన తప్పుకు జవాబుదారీగా ఉండాలని ప్రశ్నిస్తే క్రూరంగా వ్యవహరించడం హేయమైన చర్య అన్నారు. పోలీసుల దాడిలో ప్రస్తుతం ఒక విద్యార్థిని చావుబతుకుల మధ్య ఉందని ఆవేదన వ్యక్తంచేశారు.దేశంలో జరుగుతున్న పరిణామాలపై కూటమి ప్రభుత్వం నోరు మెదపడం లేదని వాపోయారు.నీట్ పరీక్షా లీకేజ్ కారణంగా రాష్ట్రంలో 50 వేల మందికి పైగా విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందారని తెలిపారు.రాష్ట్ర అధికార, ప్రతిపక్ష నేతలు నిరుమేదపాలని డిమాండ్ చేశారు.గత 14 సంవత్సరాలలో దేశవ్యాప్తంగా 152 పరీక్షా పేపర్లు లీకేజ్ గురయ్యాయని,ఇది కోట్లలో వ్యాపారం అని అన్నారు.
వేలాది మంది విద్యార్థులు శాంతి యూతంగా ర్యాలీ చేపడితే పోలీసులను మొహరించి,ఇంటర్ నెట్ ఆపేయడం,మెట్రోలను ఆపేయడం చుస్తే బీజేపీ ప్రభుత్వం యువత పోరాటానికి భయానికి లోనవుతుందనేది స్పష్టంగా అర్థమవుతుందని తక్షణమే ఇప్పటికైనా స్పందించి,దర్మేంద్రప్రధాన్ ను బర్త్ రఫ్ చేయాలనీ డిమాండ్ చేశారు.ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినంతవరకు మాకు పోరాటాన్ని కొనసాగిస్తామని పోలీసులు ఎంత నిర్బంధించిన మా ఉద్యమం ఆగదని విద్యార్థుల్లో కానీ కలిపి మరింత ఉధృతంగా పోరాటం నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్. హస్సన్,ఉదయ్,కుమార్ కిరణ్,శ్రీను,చందు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..